సాక్షి
కాకినాడ
శనివారం । 6 । జనవరి । 2024



నేటి నుంచి ఫలపుష్ప ప్రదర్శన

పుదుచ్చేరి వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన యానాంలో 22వ ఫలపుష్ప ప్రదర్శన శనివారం నుంచి మూడు రోజుల పాటు జరగనుంది.

8లో



పర్యావరణ సమతుల్యతకు పక్షుల గణన

పర్యావరణంలో సమతుల్యతను అంచనా వేసేందుకు పక్షుల గణన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.భరణి తెలిపారు.

8లో

10,700 క్యూసెక్కుల విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు శుక్రవారం 10,700 క్యూసెక్కుల గోదావరి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 3,150, మధ్య డెల్టాకు 2,050, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10 అడుగులుగా నమోదైంది.

న్యూస్‌రీల్

జాతీయ స్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ



నిశితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ, పీఈటీలు

తుని రూరల్: జాతీయ స్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో తమ విద్యార్థిని ఎన్.నిశిత రజత పతకం సాధించినట్టు వి.కొత్తూరులోని డాక్టర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ పి.నిర్మలకుమారి శుక్రవారం తెలిపారు. గత డిసెంబర్ 28 నుంచి 30 వరకూ కేరళలోని కోజికోడ్‌లో జరిగిన జాతీయ స్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో నిశిత ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొందన్నారు. ఈ పోటీల్లో ఏపీ జట్టుకు ద్వితీయ స్థానం లభించిందని తెలిపారు. కేరళ నుంచి వచ్చిన నిశితను ప్రిన్సిపాల్ నిర్మలకుమారి, పీడీ పి.జయలక్ష్మి, పీఈటీ జి.సాధన తదితరులు అభినందించారు.

సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి

సామర్లకోట: జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు, గ్రామ పంచాయతీలకు సంబంధించి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ అన్నారు. స్థానిక విస్తరణ, శిక్షణ కేంద్రం(ఈటీసీ)లో శ్రీకాకుళం నుంచి ఏలూరు వరకూ ఉన్న 11 జిల్లాల జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, ఈఓ పీఆర్డీ, సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం రెండు రోజుల శిక్షణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర ప్రణాళికలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణను ఈటీసీ ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ ఇ.కృష్ణ మోహన్ శిక్షణ నిర్వహించారు. సీనియర్ ఫ్యాకల్టీ శ్రీదేవి పాల్గొన్నారు.

12 నాటికి అభ్యంతరాల పరిష్కారం

కాకినాడ సిటీ: గత అక్టోబర్ 27న ముద్రించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలను ఈ నెల 12 నాటికి పరిష్కరించనున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. ఈ నెల 22న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తామన్నారు. ఫారం 6, 7, 8 దరఖాస్తులను గడువులోపు పరిష్కరిస్తామని,, ఈవీఎం ద్వారా ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్‌ఓ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్సార్ సీపీ), పెద్దిరెడ్డి రవికిరణ్ (బీజేపీ) తదితరులు పాల్గొన్నారు.

రేపు హాకీ క్రీడాకారుల ఎంపికలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా హాకీ సంఘం ఆధ్వర్యాన జూనియర్స్ విభాగం క్రీడాకారుల ఎంపికలు ఆదివారం నిర్వహిస్తున్నారు. సంఘ కార్యదర్శి నంబు శ్రీనివాసరావు శుక్రవారం ఈ విషయం తెలిపారు. కాకినాడ జిల్లా క్రీడా మైదానంలోని హాకీ కోర్టులో జరిగే ఈ ఎంపికలకు 2005 జనవరి 1 తరువాత పుట్టిన వారు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు తిరుపతిలో జరిగే 12వ అంతర్ జిల్లాల హాకీ పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆ రోజు ఉదయం 8 గంటలకు డీఎస్ఏ గ్రౌండ్స్‌కు హాజరు కావాలని హాకీ కోచ్ రవిరాజు సూచించారు. వివరాలకు 94403 86168 నంబరులో సంప్రదించాలన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన కమిటీ



స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా నూతన కమిటీ

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): పాఠశాల విద్యా శాఖ ఆర్‌జేడీ, డీఈఓ నాగమణి ఆధ్వర్యాన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా నూతన కమిటీ శుక్రవారం బాధ్యతలు చేపట్టింది. చైర్‌పర్సన్‌గా కలెక్టర్ కృతికా శుక్లా, వైస్ చైర్మన్‌గా జెడ్పీ సీఈఓ ఎ.రమణారెడ్డి, చీఫ్ కమిషనర్‌గా డీఈఓ నాగమణి, కమిషనర్‌గా ఉప విద్యాశాఖ అధికారి రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎంవీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ కమిషనర్‌గా ఎస్ఎస్ బేగం, జిల్లా హెడ్‌క్వార్టర్ కమిషనర్లుగా రంగారావు, జార్జి, లక్ష్మి, మాచరరావు, త్రిపుల, జగదీష్, సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీకి రాష్ట్ర భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు అభినందనలు తెలిపారు.

రాజోలు దీవిలో..
సాధికార భేరి



సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలివచ్చిన జనంలో ఓ భాగం

- పరవళ్లు తొక్కిన సామాజిక చైతన్యం
- మలికిపురం సామాజిక సాధికార బస్సు యాత్రకు పోటెత్తిన ప్రజా ప్రవాహం
- కదం తొక్కిన బడుగులు
- ప్రతిధ్వనించిన 'జై జగన్' నినాదం
- మంత్రులు, నేతలకు అడుగడుగునా బ్రహ్మరథం

సాక్షి, అమలాపురం/మలికిపురం: వశిష్ట గోదావరి, సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్న రాజోలు నియోజకవర్గంలో సామాజిక చైతన్యం నిండు గోదావరిలా పరవళ్లు తొక్కింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు జరిగిన మేలును వివరించేందుకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికార బస్సు యాత్రలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాజోలు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మలికిపురంలో శుక్రవారం జరిగిన ఈ సాధికార బస్సు యాత్రకు వేలాదిగా ప్రజలు పోటెత్తారు. యాత్రకు తరలివచ్చిన ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీల నోట ఆత్మ గౌరవం నినాదం దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనించింది. గర్వంగా తలెత్తుకుని తమ గురించి చెప్పుకునేలా చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల వేలాదిగా మహిళలు, యువతీయువకులు, బడుగు, బలహీన వర్గాల వారు అంతులేని అభిమానం చూపించారు. సాధికార బస్సు యాత్రకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. సభా ప్రాంగంలో 'జై జగన్' అంటూ పెద్ద పెట్టున పదేపదే నినదించారు. తామంతా సంక్షేమ సారథి జగన్ వెంటే అన్నట్టు ఆయా వర్గాల వారు కదం తొక్కారు.

దారి పొడవునా వ్యాపారులు, సామాన్యులు బస్సుపై ఉన్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్‌తో పాటు స్థానిక పార్టీ నేతలకు చేతులూపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల ప్రసంగాలు సభికుల్లో ఉత్తేజాన్ని నింపాయి. వివిధ వర్గాలకు సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించినప్పుడు.. జనం హర్షధ్వానాలతో మద్దతు తెలిపారు. తొలుత స్థానిక పార్టీ నాయకుడు కేఎస్ఎన్ రాజు ఇంటి వద్ద రాజ్యసభ సభ్యుడు మోపిదేవి, ఎమ్మెల్యే రాపాక విలేకర్ల సమావేశం నిర్వహించారు. అక్కడి నుంచి సభాస్థలి వరకూ భారీ ర్యాలీతో బస్సు యాత్ర నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

మలికిపురం.. జనసాగరం

రాజోలు నియోజకవర్గ పరిధిలోని మలికిపురం కనకదుర్గ ఆలయం వద్ద ఉన్న మెయిన్ రోడ్డు వద్ద వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర సభ జరిగింది. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచీ వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. దీంతో మెయిన్ రోడ్డు జనసంద్రంగా మారింది. జయహో జగనన్న నినాదాలు హోరెత్తాయి. వైఎస్సార్ సీపీ జెండాలు, ఫ్లెక్సీలతో శివకోడు నుంచి మలికిపురం సెంటర్ మీదుగా సఖినేటిపల్లి మండలం అప్పనరామునిలంక వరకూ ప్రధాన రహదారి ఇరువైపులా నీలం, తెలుపు, ఆకుపచ్చ రంగులను అద్దుకున్నాయి. బస్సు యాత్ర వెంట నిర్వహించిన ర్యాలీకి జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు. బస్సుకు ముందు, వెనుక భాగంలో వందలాదిగా యువకులు మోటారు సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు.



సామాజిక సాధికార బస్సు యాత్ర సభలో ప్రసంగిస్తున్న మంత్రి వేణు. చిత్రంలో మంత్రి విశ్వరూప్, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, ఎమ్మెల్సీలు కుడుపూడి, ఇజ్రాయిల్

నమ్మకాన్ని అమ్ముకున్న చరిత్ర చంద్రబాబుదే..

బస్సు యాత్ర సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ మోపిదేవి, మంత్రులు విశ్వరూప్, వేణు, ఎమ్మెల్యే రాపాకలు టీడీపీ, జనసేనలపై విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కరివేపాకులా వాడుకుని వదిలేశారని దుయ్యబట్టారు. మోపిదేవి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారిని అమ్ముకున్న చరిత్ర చంద్రబాబుది అయితే.. వారిని నమ్ముకున్న చరిత్ర సీఎం జగన్‌దని అన్నారు. బీసీలను ఉన్నత నేతలుగా తయారు చేసే కర్మాగారాన్ని నెలకొల్పానని చెప్పుకొంటున్న చంద్రబాబు.. ఎంత మంది బీసీలను రాజ్యసభకు పంపించారో చెప్పాలని ప్రశ్నించారు. టీడీపీ తరఫున రాజ్యసభకు కోట్ల రూపాయలు ఉన్నవారిని, సొంత కులం వారిని చంద్రబాబు పంపారని, దీనికి భిన్నంగా సీఎం జగన్ బీసీలను పంపించారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ తిరిగి సీఎం కావాలని, అప్పుడే బడుగు, బలహీనవర్గాల వారికి మరింత మేలు జరుగుతుందని చెప్పారు.

బాబు వస్తే పథకాలు ఆగిపోతాయి

చంద్రబాబు అధికారంలోకి వస్తే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు హెచ్చరించారు. ఆ సమయంలో సభలో ఉన్న వారంతా 'నిజమే.. నిజమే' అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ, ఇచ్చిన ఒక్క మాటకు కూడా కట్టుబడిన నైజం చంద్రబాబుది కాదని గుర్తు చేశారు. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే ఇప్పుడు అమలవుతున్న పథకాలను నిలిపివేస్తారని, ఈ విషయాన్ని అన్ని వర్గాల వారూ ముఖ్యంగా మహిళలు ఈ విషయాన్ని గుర్తించాలని, అందరికీ చెప్పాలని కోరారు. కార్యక్రమంలో టీటీడీ సభ్యుడు గాదిరాజు వెంకట సుబ్బరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ అడబాల బ్రహ్మాజీరావు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, జిల్లా గ్రీవెన్స్ సెల్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సభలో యువజనోత్సాహం



మలికిపురంలో సాగుతున్న భారీ ర్యాలీ

అర్హులందరికీ సంక్షేమం

- కలెక్టర్ కృతికా శుక్లా
- నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు
- జిల్లాలో 11,522 మందికి రూ.5.79 కోట్ల లబ్ధి

కాకినాడ సిటీ: ఆగస్టు - డిసెంబర్ నెలలకు సంబంధించి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా జిల్లాలోని 11,522 మందికి రూ.5,79,10,291 మేర లబ్ధి చేకూరిందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి, వివిధ కారణాలతో లబ్ధి పొందలేకపోయిన వారికి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు ద్వారా లబ్ధి చేకూర్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ నగరాభివృద్ధి సంస్థ (కొడా) చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, లబ్ధిదారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, లబ్ధిదారులకు కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు నమూనా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ, గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అందిస్తోందని అన్నారు.



నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్సీ పద్మశ్రీ, కొడా చైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి

అర్హత ఉండి ఏ కారణంతోనైనా లబ్ధి పొందని వారు వెంటనే వారి గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే, పరిశీలించి, ద్వైవార్షిక నగదు మంజూరులో లబ్ధి చేకూర్చారని తెలిపారు. ఏటా జూన్-జూలై, డిసెంబర్-జనవరి నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. జిల్లాలో మరో 4,440 మందికి బియ్యం కార్డులు మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌ఓ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, బీసీ కార్పొరేషన్ ఈడీ బి.శ్రీనివాసరావు, మత్స్య శాఖ జేడీ పీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ద్వైవార్షిక లబ్ధి వివరాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.)
ఈబీసీ నేస్తం	122	18,30,000
జగనన్న అమ్మ ఒడి	1,434	2,02,76, 291
జగనన్న చేదోడు	719	71,90,000
వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా	97	69,60,000
వైఎస్సార్ కాపు నేస్తం	235	35,25,000
వైఎస్సార్ మత్స్యకార భరోసా	451	45,10,000
వైఎస్సార్ నేతన్న నేస్తం	4	96,000
వైఎస్సార్ వాహన మిత్ర	129	18,50,000
వైఎస్సార్ పెన్షన్ కానుక	3,891	1,16,73,000
బియ్యం కార్డులు	4,440	---

ప్రజలకు అధునాతన వైద్య సేవలు

- మంత్రి దాడిశెట్టి రాజా
- తుని ఏరియా ఆసుపత్రిలో అభివృద్ధి పనులు ప్రారంభం

తుని: ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.1.80 కోట్లతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపీ, ఐసీయూ, విశ్రాంతి భవనం, క్యాంటీన్‌లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తుని ఏరియా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అధునాతన సదుపాయాలు కల్పించామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉండే అధునాతన సాంకేతిక పరికరాలు, పలు విభాగాలకు సంబంధించిన మెషీన్లు, లేబొరేటరీ వంటి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఆసుపత్రిని ఆదాయ వనరుగా మార్చిందని, రోగుల నుంచి సొమ్ములు వసూలు చేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే పేదలకు వైద్యంతో పాటు ఉచితంగా భోజన సదుపాయం కూడా కల్పించామని తెలిపారు. మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్నను మంత్రి రాజా ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచి సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పోతుల లక్ష్మణ్, దొరబాబు, పోలసానపల్లి పద్మావతి, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, పోతల రమణ పాల్గొన్నారు.



తుని ఏరియా ఆసుపత్రిలో లాప్రోస్కోపీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రాజా

'సాధికార యాత్ర'కు సర్వం సిద్ధం

- నేడు పెద్దాపురంలో నిర్వహణ
- బైక్ ర్యాలీ, బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు
- ఎక్కడ చూసిన వైఎస్సార్ సీపీ జెండాల రెపరెపలు

సామర్లకోట: వైఎస్సార్ సీపీ పాలనలోనే సామాజిక సాధికారత సాకారమైంది. ఆయా వర్గాలకు అభివృద్ధి దరి చేరింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తగిన గుర్తింపు దక్కింది. వివిధ సంక్షేమ పథకాలతో పాటు మంత్రి వర్గం, నామినేటెడ్ పోస్టుల్లో సైతం సామాజిక న్యాయానికి వైఎస్సార్ సీపీ పెద్ద పీట వేసింది. సీఎం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు జరిగిన మేలును వివరించేందుకు వైఎస్సార్ సీపీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర శనివారం పెద్దాపురం పట్టణంలో జరగనుంది. పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహణకు వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యాన విస్తృత ఏర్పాట్లు చేశారు. సభా స్థలం, పార్కింగ్ తదితర పనులను దొరబాబు, పెద్దాపురం మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు శనివారం సాయంత్రం పరిశీలించారు. సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభను విజయవంతం చేయాలని దొరబాబు పిలుపునిచ్చారు.



పెద్దాపురంలో సభా స్థలం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న దవులూరి దొరబాబు



సభకు సిద్ధమవుతున్న వేదిక

స్వాగత ఫ్లెక్సీలతో నిండిన పెద్దాపురం

సాధికారిక బస్సు యాత్ర సందర్భంగా వైఎస్సార్ సీపీ కేడర్‌లో నూతనోత్సాహం వచ్చింది. ఈ యాత్ర సాగే ప్రతి ప్రాంతాన్నీ వైఎస్సార్ సీపీ జెండాలతో అందంగా అలంకరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలుపుతూ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బస్సు యాత్రలో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలకు తగిన స్థాయిలో స్వాగత ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా యాత్రకు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు, మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ హాజరు కానున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యాన్ని వీరు తమ ప్రసంగాల్లో వివరిస్తారు.

యాత్ర సాగుతుందిలా..

సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభను పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లోని విక్టరీ బజార్ వద్ద నిర్వహించనున్నారు. బస్సు యాత్ర శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు పెద్దాపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయానికి చేరుతుంది. అక్కడ దవులూరి దొరబాబు ఆధ్వర్యాన మంత్రులు మీడియాతో మాట్లాడతారు. అనంతరం పాదయాత్రగా మున్సిపల్ సెంటర్‌కు మూడు గంటలకు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తారు. ప్రయాణికులు, వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వచ్చిన బస్సులు పెద్దాపురం పోలీసు స్టేషన్ మీదుగా ఏడీబీ రోడ్డు నుంచి కాకినాడ వెళ్లే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

సామాజిక సాధికారతకు ప్రతీక



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పారదర్శకతతో అందిస్తున్న సామాజిక సాధికారతకు ప్రతీకగా పెద్దాపురంలో నిర్వహించే బస్సు యాత్ర నిలుస్తుంది. నియోజకవర్గ ప్రజలు నన్ను, పార్టీని ఎంతగానో ఆదరిస్తున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం దక్కింది. ఇంత వరకూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన 98 వేల మందికి డీబీటీ ద్వారా నేరుగా రూ.876 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా 63 వేల మందికి రూ.198 కోట్ల మేర లబ్ధి చేకూరింది.

– దవులూరి దొరబాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, సామర్లకోట

జాతీయ టెన్నిస్ పోటీలు విజయవంతంగా నిర్వహించాలి



సమీక్షిస్తున్న జేసీ ఇలక్కియ

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకూ కాకినాడలో జరగనున్న 67వ జాతీయ టెన్నిస్ అండర్-19 బాలుర పోటీలను విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ఈ పోటీల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం తన చాంబర్‌లో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ, కాకినాడ డీఎస్ఏ గ్రౌండ్స్‌లో జరిగే ఈ పోటీల్లో 29 రాష్ట్రాల నుంచి 44 జట్లు పాల్గొంటాయని తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు కలిపి 308 మంది హాజరవుతున్నారన్నారు. వీరికి ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లూ చేయాలని సూచించారు. ఆటగాళ్లకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా ప్రాంగణంలో అంబులెన్స్, డాక్టర్, ఇద్దరు నర్సులను, మందులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సమావేశంలో డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్, ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి రాజు, పాఠశాల విద్యా శాఖ ఆర్‌జేడీ, డీఈఓ నాగమణి, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, కాకినాడ
నాగమల్లితోట, కాకినాడ - 533 003
KDCCB
స్థిరాస్తి బహిరంగ వేలము ప్రకటన

ది.08.10.2023వ తేదిన సాక్షి, ఈనాడు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో ప్రకటన ద్వారా మండపేటలో గల జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, కాకినాడ యొక్క మిద్దాలు దాఖలా స్థిరాస్తిని ది.24.10.2023 వ తేదిన ఉదయం.10.00గంటలకు బహిరంగ వేలం వేయుటకు ప్రకటన ఇవ్వుట జరిగినది. సదరు ది.24.10.2023 వ తేదిన జరిగిన బహిరంగ వేలంలో సదరు వేలమును కొన్ని కారణముల వలన రద్దు చేయుట జరిగినది. ప్రస్తుతం ది.22.01.2024వ తేదిన మరల సదరు మండపేటలో గల స్థలము బహిరంగ వేలం వేయుటకు నిశ్చయించుట జరిగినది.

షరతులు : 1.ది.08.10.2023 వ తేదిన దినపత్రికలలో ఇచ్చిన ప్రకటన ప్రకారం సదరు షరతులు అన్నియును వర్తించును. 2.సదరు షరతులతో పాటు అదనపు షరతులు కూడా నూతనంగా విధించుట జరిగినది. 3. బ్యాంకునకు సదరు విషయమై సర్వహక్కులు గలవు. సదరు పాత షరతులు మరియు నూతన షరతులు, అప్లికేషను కూడా బ్యాంకు website. www.kakinadadccb.in నందు ఉంచుట జరిగినది.

కావున ఆసక్తిగల పాటదారులు బ్యాంకు యొక్క మండపేటలో స్థిరాస్తికు సంబంధించి బహిరంగవేలంలో పాల్గొనవలసినదిగాను, వేలంలో పాల్గొనువారు సదరు ది.22.01.2024వ తేదిన సదరు వేలంలో పాల్గొనుటకు బ్యాంకు వెబ్‌సైట్‌నందు గల అప్లికేషను పూర్తి చేసి సదరు అప్లికేషనుతోపాటు వేలంలో పాల్గొనుటకు ధరావత్తు మొత్తం రూ.10.00లక్షలు డిమాండు డ్రాఫ్టును కూడా తీసుకొని వేలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

సం/- **అధీకృత అధికారి,** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, కాకినాడ

పబ్లిక్ నోటీస్
VASTU HOUSING FINANCE
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
A Public Ltd. Company Incorporated under the Companies Act, 1956
Date of Incorporation: 04.02.2005; **CIN**: U65922MH2005PLC272501,
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్ : యూనిట్‌నెం. 203 & 204, 2వ అంతస్తు, ఎ వింగ్ నవభారత్ ఎస్టేట్స్, జకారియా బందర్ రోడ్, సెవ్రి(వెస్ట్), ముంబై-400015
Tel No: 022-24190911; Email: cs@vastuhfc.com Website: https://www.vastuhfc.com;

బ్రాంచి ఆఫీస్ మార్పు : వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (కంపెని) రాజమండ్రిలో గలది. **నూతన భవనంలోనికి ది.16-04-2024 నుండి** మార్చబడుచున్నది. కావున ఖాతాదారులు గమనించగలరు.
పాత చిరునామా : డో.నెం. 6-3-13, 1వ అంతస్తు, సౌత్‌ఇండియన్ బ్యాంక్ పైన, చల్లపల్లి వారివీధి, టి.నగర్, రాజమహేంద్రవరం (రాజమండ్రి) ఆంధ్రప్రదేశ్
కొత్త చిరునామా : డో.నెం. 7-26-21/1, 1వ అంతస్తు, ఉల్లితోట వీధి, రెవెన్యూ వార్డు-4, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533101.
మా పాత ఆఫీసు పై అడ్రస్‌లో ది.15-04-2024 నుండి 16-04-2024 వరకు మాత్రమే ఖాతాదారులకు సేవలు అందించబడును.
ఖాతాదారులకు సంబంధించి ఏ విధమైన వివరాలకు :
customercare@vastuhfc.com
చిరునామా : యూనిట్‌నెం. 203 & 204, 2వ అంతస్తు, ఎ వింగ్ నవభారత్ ఎస్టేట్స్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబై-400015

పబ్లిక్ నోటీస్
VASTU FINSERVE
వాస్తు ఫిన్సర్వ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
A Private Limited Company Incorporated under the Companies Act, 2013
Date of Incorporation: 28.09.2018; CIN: U65990MH2018PTC314935,
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్ : యూనిట్‌నెం. 203 & 204, 2వ అంతస్తు, ఎ వింగ్ నవభారత్ ఎస్టేట్స్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబై-400015
Toll Free No.: 1800 22 0001; Email: Secretarial@vastufinserve.com
బ్రాంచి ఆఫీస్ మార్పు : వాస్తు ఫిన్సర్వ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (కంపెని) రాజమండ్రిలో గలది. **నూతన భవనంలోనికి ది.16-04-2024 నుండి** మార్చబడుచున్నది. కావున ఖాతాదారులు గమనించగలరు.
పాత చిరునామా : డో.నెం. 6-3-13, 1వ అంతస్తు, సౌత్‌ఇండియన్ బ్యాంక్ పైన, చల్లపల్లి వారివీధి, టి.నగర్, రాజమహేంద్రవరం (రాజమండ్రి) ఆంధ్రప్రదేశ్
కొత్త చిరునామా : డో.నెం. 7-26-21/1, 1వ అంతస్తు, ఉల్లితోట వీధి, రెవెన్యూ వార్డు-4, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533101.
మా పాత ఆఫీసు పై అడ్రస్‌లో ది.15-04-2024 నుండి 16-04-2024 వరకు మాత్రమే ఖాతాదారులకు సేవలు అందించబడును.
ఖాతాదారులకు సంబంధించి ఏ విధమైన వివరాలకు :
customercare@vastufinserve.com
చిరునామా : యూనిట్‌నెం. 203 & 204, 2వ అంతస్తు, ఎ వింగ్ నవభారత్ ఎస్టేట్స్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబై-400015

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



మలికిపురంలో మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు, మంత్రులు విశ్వరూప్, వేణు, ఎమ్మెల్యే రాపాక

- ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు
- దిగ్విజయంగా సాధికార యాత్రలు

మలికిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందని, అందుకే సామాజిక సాధికార యాత్రలు దిగ్విజయంగా జరుగుతున్నాయని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం మలికిపురంలో పార్టీ నాయకుడు కేఎస్ఎన్ రాజు స్వగృహం వద్ద విలేకరుల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఆధ్వర్యాన జరిగిన ఈ సమావేశంలో ఎంపీ మోపిదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుండడంతో సాధికార యాత్రతో ప్రజల ముందుకు వస్తున్నామన్నారు. దీనికి అందుకే ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గత ఎన్నికల హామీలైన నవరత్న పథకాలు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రంలో పేదలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ సామాజికంగా, రాజకీయంగా అనేక పదవులు కేటాయించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలని కోరుకుంటున్నారని వివరించారు. ముఖ్యంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మోపిదేవి అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని అన్నారు. పొత్తులతో ప్రతిపక్షాలు వచ్చినా వైఎస్సార్ సీపీని ఏమీ చేయలేరన్నారు.

అందరికీ సమన్యాయం: ఎమ్మెల్యే రాపాక

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరిగిందని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రత్యేక స్థానం కల్పించి, వారి సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులకు కనబడడం లేదని, అందుకే లేనిపోని నిందలు వేస్తున్నారన్నారు. ప్రస్తుతం రాజోలు నియోజకవర్గంలో చేయూత పథకం ద్వారా ఎస్సీ మహిళలు 6,660 మంది రూ.27.90 కోట్ల లబ్ధి పొందారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలు కేవలం పైరవీలు చేసే వారికే దక్కాయన్నారు. నిజమైన పేదలకు ఎప్పుడూ ఒక్క పైసా కూడా రుణం అందించలేదన్నారు. సీఎంగా జగన్ అధికారం చేపట్టాక పైరవీలకు చెక్ పెట్టి, సంక్షేమ లబ్ధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సమావేశంలో మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ గాదిరాజు సుబ్బరాజు, నాయకుడు కేఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫలపుష్ప ప్రదర్శన

- యానాంలో ప్రజా ఉత్సవాలు
- మూడు రోజుల పాటు నిర్వహణ



బాలయోగి స్టేడియం వద్ద ఫలపుష్ప ప్రదర్శన ముఖద్వారం పనులు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వ్యవసాయాధికారులు

యానాం: యానాంలో ఫలపుష్ప ప్రదర్శనకు సర్వం సిద్ధమైంది.. పుదుచ్చేరి వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22వ ఫలపుష్ప ప్రదర్శన శనివారం నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఇక్కడి జీఎంసీ బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో శనివారం సాయంత్రం 4 గంటల నుంచి నిర్వహించే ఈ ప్రదర్శనలో వందలాది రకాల పుష్పజాతి మొక్కలు, వివిధ ఫలాలను ప్రదర్శించనున్నారు. ఇప్పటికే రూ.లక్షలు వెచ్చించి కడియం, పూణే, బెంగుళూరు తదితర ప్రాంతాల నుంచి మొక్కలను తీసుకువచ్చి అందంగా అమర్చుతున్నారు. అదేవిధంగా వివిధ అరటి, కొబ్బరి గెలలు, గుమ్మడి, బూడిద గుమ్మడి, అనప తదితర వాటిని సైతం ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెరటి తోటల పెంపకంపై పోటీలు, రంగోలీ, వివిధ వంటల పోటీలను సైతం నిర్వహించనున్నారు. ఫల, పుష్ప ప్రదర్శన ముఖ ద్వారాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆవరణ లోపల భాగం ప్రజలు వీక్షించేందుకు వీలుగా బారికేడ్లు సైతం పెడుతున్నామని వ్యవసాయ శాఖ డీడీ శివ సుబ్రహ్మణ్యన్, వ్యవసాయాధికారి జోగిరాజు, ఖాన్ తెలిపారు. అలాగే బాలయోగి స్టేడియం ప్రాంగణంలో 20వ యానాం ప్రజా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కళలు, సాంస్కృతిక రంగాల్లో అద్వితీయమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్న కళాకారులతో వివిధ నృత్యాలు, డ్యాన్స్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. 6న జానపద సినీ ఆర్కెస్ట్రా, లింగిడి లింగిడి, రేలారే ఫేమ్ సింగర్ రఘు బృందంచే జానపద గీతాలు, నాట్యాచార్య కృష్ణకుమార్ శిష్యులచే శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శన, సంబల్‌పూర్ ఒడిశా నృత్యాలు, చెన్నై మోహన్‌చే మ్యాజిక్‌షో ఉంటుంది. 7న కోల్‌కతా గ్రూప్‌చే డ్యాన్స్, ట్విన్ జగ్లర్స్ టీమ్‌చే స్కిల్‌షో, మోడల్స్‌తో ఫ్యాషన్ షో, మణిపూరి క్లాజికల్ డ్యాన్స్, 8న ముగింపు వేడుకలు, ప్రముఖ నేపథ్య గాయకులతో సినీ ఆర్కెస్ట్రా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి సీఎం రంగసామి, స్పీకర్ సెల్వం, మంత్రి లక్ష్మీనారాయణ, జయకుమార్, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తదితరులు హాజరు కానున్నారని ఆర్ఏఓ మునిస్వామి తెలిపారు.

పర్యావరణ సమతుల్యతకు పక్షుల గణన

నేడు ప్రత్యేక బృందాలతో లెక్కింపు



పక్షుల గణనకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరిస్తున్న అటవీ అధికారులు, సైంటిస్టులు

తాళ్లరేవు: పర్యావరణంలో సమతుల్యతను అంచనా వేసేందుకు పక్షుల గణన ఎంతగానో దోహదపడుతుందని, అందుకే ప్రభుత్వం ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.భరణి తెలిపారు. శుక్రవారం కోరంగి బయో డైవర్సిటీ సెంటర్‌లో నిర్వహించిన ఏసియన్ వాటర్ బర్డ్ సెన్సెస్- 2024 వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. మడ అటవీ ప్రాంతంలో సంచరించే వివిధ రకాల పక్షులు, దూర ప్రాంతాల నుంచి వలస వచ్చే పక్షులను లెక్కించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. దీనికి సంబంధించి తమ సిబ్బందితో పాటు ఒక ఫొటోగ్రాఫర్, ఒక శాస్త్రవేత్త, ఒక స్టూడెంట్‌తో కలిపి నలుగురు సభ్యులతో కూడిన 12 బృందాలను సిద్ధం చేశామన్నారు. శనివారం తెల్లవారు జామున మూడు గంటల నుంచి ప్రత్యేక కెమెరాలతో పలు ప్రాంతాల్లో పక్షుల గణన చేపట్టనున్నట్లు వివరించారు. నేషనల్ బయో డైవర్సిటీ అథారిటీ ఫీల్డ్ ఎక్స్‌పర్ట్ శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ పక్షులను ఎలా గుర్తించాలి, గణన ఎలా చేపట్టాలనే అంశాలను బృంద సభ్యులకు తెలిపారు. నేషనల్ ఏసియన్ వాటర్ బర్డ్ సెన్సెస్ కోఆర్డినేటర్, బొంబే నేచురల్ హిస్టరీ సొసైటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి.సత్యాసెల్వం, ఇండియన్ బర్డ్ కన్జర్వేషన్ నెట్‌వర్క్ కోఆర్డినేటర్ కె.మృత్యుంజయరావుతో పాటు బీఎన్‌హెచ్ఎస్ కోఆర్డినేటర్, సీనియర్ సైంటిస్ట్ పర్వీన్ షేక్, రీసెర్చ్ సైంటిస్ట్ డి.మహేష్‌బాబు తదితరులు పక్షుల గణన ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా పక్షుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో 1967 నుంచి పక్షుల గణన ప్రారంభమైందన్నారు. అయితే ఆసియా ఖండంలో మాత్రం 1987 నుంచి 27 దేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పక్షుల గణనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల సబ్ డీఎఫ్ఓలు టి.అనూష, ప్రసాద్, ఫారెస్ట్ రేంజర్ వరప్రసాద్, ఉంగరాల వెంకటేశ్వరరావు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

KAKINADA SMART CITY CORPORATION LIMITED
NOTICE INVITING REQUEST FOR PROPOSAL

No. KSCCL/SMART CITY/2023-24/01 Dt. 05.01.2024

Notice inviting Request for Proposal for inviting sealed quotations in conforming with EoI document through Registered Post / By hand/ Email to the office of the undersigned from interested Agencies/Firms/ Companies/Individuals for

S.No	Name of Work
1.	Request for Proposal for Engagement of Agency for Operation and Maintenance of Hall at Ground Floor of Science Centre on Rental Basis

The interested agencies can obtain Request for Proposal (RFP) documents from 11.00 AM on 08.01.2024 from following
1. KSCCL office located at Extension of CCC Building, Victoria Water Works, 3 Light Junction Road, Ramaraopeta, Kakinada - 533004
2. Through email request to **smartcityofficekakinada@gmail.com**
3. **http://www.ksccl.in**

The last date for receipt of Request for Proposal along with bid is 17.01.2024 till 05.00 PM.

They can apply for Request for Proposal (RFP) documents by paying Demand Draft for Rs. 10,000/- in favour of the Managing Director, Kakinada Smart City Corporation Limited payable at Kakinada.

For Clarifications - Mobile: 9000451783,9959799135.

Any clarification can be obtained in the office of the undersigned. The Authority reserves the right to accept or reject any or all bids without assigning any reason thereof.

CEO & Managing Director
KSCCL, Kakinada

అప్పు‘రూపం’ స్వామీ...



తుని రూరల్: ఎస్.అన్నవరంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పులిహోర, బూరెలు, తులసీ దళాలతో స్వామివారి రూపాన్ని వినూత్నంగా తీర్చిదిద్దారు. శుక్రవారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఆలయం ప్రాంగణంలో టన్ను పులిహోరతో ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి రూపాన్ని తీర్చిదిద్దారు. వెండి కిరీటం, పాదాలతో అలంకరించారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్న సమారాధన చేశారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన భువనేశ్వరిని అభినందిస్తున్న నాయకులు

కాజులూరు: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కాజులూరు మండలం గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన నల్లమిల్లి భువనేశ్వరి ఎంపికైంది. ఈ మేరకు శుక్రవారం ఆ పాఠశాలలో స్కూల్ హెచ్ఎం పి.సుశీలమణి ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. స్కూల్ పీడీ జి.సునీల్‌కుమార్ మాట్లాడుతూ నవంబర్‌లో ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తమ పాఠశాల పదో తరగతి విద్యార్థిని నల్లమిల్లి భువనేశ్వరి పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకూ రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో భువనేశ్వరి రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 మంది క్రీడాకారులు ఎంపిక కాగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి భువనేశ్వరి ఒక్కరే ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఆమెను సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరీదేవి, ఎంపీటీసీ సభ్యుడు జొన్నకూటి పద్మజ, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డి, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ మాత నాగరాజు తదితరులు అభినందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■ One Sitting, 10th, Inter, Degree, B.Tech., (All Groups) Diploma, I.T.I., భీమవరం, కాంటాక్ట్ : 96669 63197, 96425 75794. [P-772864]

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, అత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2327]



HOUSE FOR SALE

■ కాకినాడ డి.మార్ట్ దగ్గరలో 480 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ స్థలం, రామేశ్వరం కొత్తూరు దగ్గర 2 ఈస్ట్ ఫేసింగ్ బిల్డింగ్స్ తూరంగి అయ్యప్ప స్వామి గుడి దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకం ✆ : 95500 58067 [R-210]

స్థలం అమ్మకం

■ కాకినాడ, చీడిగ, గుడాలవారి రోడ్‌లో 164 చ॥గజాలు (28x53) ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్: 94937 07906 [V-2335]

■ అమలాపురం చల్లపల్లి రూటులో జమిందారి తూము మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న అత్యంత విలువైన 28 సెంట్లు స్థలం అమ్మబడును. సంప్ర : ✆ : 98481 99780 [R-6532]

TO-LET

■ రాజమండ్రి మోరంపూడి జంక్షన్ వద్ద 3rd ఫ్లోర్‌లో 2000 Sq.ft లో A/C, False ceiling, లిఫ్ట్, పార్కింగ్ వసతులతో Office స్పేస్ రెంట్‌కి ఇవ్వబడును. సంప్రదించండి. ✆ : 98832 89999 [R-6530]



■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6531]

GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299



■ అనపర్తి, ద్వారపూడి నందు సెక్యూరిటీ గార్డులు జీతం 11000, సెక్యూరిటీ సూపర్వైజర్ జీతం 15000 కావలెను. 8 hrs డ్యూటీ. సెల్ : 96522 44848, 88857 67111 [R-317]

■ అమ్మ ఓల్డేజ్ హోమ్ & హోమ్‌కేర్ నర్సింగ్ సర్వీసెస్. వృద్ధులను, పేషెంట్లను వారి ఇంటి వద్దనే ఉంటూ పనిచేయుటకు నర్సులు, ఆయాలు M/F కావలెను. జీతం: 20వేలు వరకు. సంప్ర: 73068 99899 [B-846]

■ వర్క్ ఫ్రం హోమ్, డిజిటల్ వర్క్ Age: 18 to 55 మధ్య, అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ ఆపైన, పార్ట్ / ఫుల్ టైమ్ అవకాశం. దీనర్‌మై సంప్ర: 95155 54748 [B-1308]

■ SM Shree Golden Gate Resorts (I) Pvt. Ltd. Walk-in-interview (10 AM to 5 PM) Marketing Managers Cluster Heads (No age Limit) M/F VL Thakur 92954 04035 VT School Opp. 3rd Floor, Venkat Plaza, Danavaipeta, RJY [R-4679]

■ **Wanted Male Marketing Executives, Qualification Inter / Degree Salary: 10,000/- to 12,000/- Age Limit : 21 to 45years, Working location: Master Minds College, Rajamundry. Contact: 9248733370** [G-4951]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



